









షాద్‌నగర్ సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్

# జయభేరిలా..
# జన హోరు..






చేవెళ్ల సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

చేవెళ్ల సభకు తరలివస్తున్న జనం





రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలకు జనం పోటెత్తారు. అశేష జనవాహినితో రెండు సభల ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. వేలాది మంది ప్రాంగణాల బయట, రోడ్లపై నుంచే సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని విన్నారు. పార్టీ శ్రేణుల ఈలలు, కేకలు, జై కేసీఆర్.. జైజై బీఆర్ఎస్.. కారుగుర్తుకే మన ఓటు.. అన్న నినాదాలు ఇరు సభల్లో దద్దరిల్లాయి. గులాబీ జెండాలు, కటౌట్లు, ఫ్లెక్సీలతో దారులన్నీ గులాబీ మయమయ్యాయి. పార్టీ శ్రేణుల నృత్యాలతో నూతనోత్సాహం నెలకొన్నది. జాతరలా తరలివచ్చిన జనంతో పండుగ వాతావరణం నెలకొన్నది. రెండు సభల్లోనూ కళాకారుల ఆటపాటలు సభికులను ఉర్రూతలూగించాయి.



షాద్‌నగర్ సభలో బీఆర్ఎస్‌కు జైకొడుతున్న మహిళలు



షాద్‌నగర్ సభా ప్రాంగణం బయట ఉన్న జనం



చేవెళ్ల సభలో పాట పాడుతున్న బిత్తిరి సత్తి








చేవెళ్లలో కళాకారుల ఆటాపాట..



చేవెళ్ల సభకు వచ్చిన అశేష జనవాహిని



షాద్‌నగర్ సభకు హాజరైన జనం